క్లుప్తంగా

'అన్నదాత సుఖీభవ'కు 13లోగా దరఖాస్తు చేసుకోండి



మాట్లాడుతున్న జిల్లా ఉద్యానవన అధికారిణి శ్యామల

తగరపువలస: అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత కలిగిన వారు ఈ నెల 13లోగా రైతు సేవా కేంద్రాలలో సంబంధిత ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని ఆనందపురం మండల వ్యవసాయాధికారిణి ఛాయా సంధ్యా రత్నప్రభ సూచించారు. మంగళవారం మండలంలోని గిడిజాల, కణమాం పంచాయతీలలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జిల్లా ఉద్యానవన అధికారిణి శ్యామల మాట్లాడుతూ జీడి, మామిడి తోటల్లో ఈ నెలలో కొమ్మలు కత్తిరింపు చేసుకోవాలన్నారు. అలాగే పచ్చిరొట్ట ఎరువుల ఆవశ్యకత గురించి తెలియజేశారు. హైబ్రిడ్ కూరగాయల సాగుకు ప్రభుత్వం విత్తనాలు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యానవన సహాయకురాలు పి.సరోజ పాల్గొన్నారు.

240 మందికి వైద్య పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

భీమునిపట్నం: భీమిలిలోని కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ జన్మదినం సందర్భంగా మంగళవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. మధురవాడకు చెందిన నియోవిజన్ మరియు నియో స్కిన్ హాస్పిటల్ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో 240 మంది రోగులు పాల్గొనగా వారికి డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ సుహాసిని కంటి పరీక్షలు, చర్మ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందించారు. శ్రీరామ్ మాట్లాడుతూ ఇటువంటి వైద్య శిబిరాలను మరిన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, కలిగొట్ల భానోజీరావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి




రెడ్డిపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పద్మనాభం: బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరుతూ సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో రెడ్డిపల్లిలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ ఏఎంవో శ్రీదేవి మాట్లాడుతూ 14 ఏళ్ల లోపు పిల్లలు బడిలోనే ఉండాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు ఉచితంగా ఇస్తారని చెప్పారు. ర్యాలీలో ఎస్ఎస్ఏ ఏఎల్ఎస్ శ్రీనివాసరావు, సీఆర్పీ రమణ, రెడ్డిపల్లి హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరమెట్ట చుట్టూ రేపు ప్రదక్షిణ

తగరపువలస: జీవీఎంసీ భీమిలి జోన్ ఒకటో వార్డు వెంకటేశ్వరమెట్ట చుట్టూ గురువారం ఉదయం గిరి ప్రదక్షిణ నిర్వహించనున్నట్టు ఆలయ ట్రస్టీ రాజగిరి కుసుమహర తెలిపారు. గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులు ఉదయం 5.30 గంటలకు ఆలయం వద్దకు చేరుకోవాలని కోరారు.

గుర్తు తెలియని వ్యక్తికి తీవ్ర గాయాలు



గాయాలతో కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి

పీఎం పాలెం: కారుషెడ్ కూడలిలో ఈ నెల 7వ తేదీ రాత్రి 9.30 గంటల సమయంలో రోడ్డు దాటుతున్న వ్యక్తిని గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుని స్థానిక పోలీసులు 108 వాహనంలో కేజీహెచ్‌కు తరలించారు. అతని వివరాలు తెలియక పోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేశామని పీఎం పాలెం పోలీస్ స్టేషన్ సీఐ బాలకృష్ణ తెలిపారు. క్షతగాత్రుని వివరాలు తెలిస్తే 94407 96060కు ఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు.

పేదల గుండె చప్పుడు వైఎస్సార్

తెలుగువారి మదిలో మీ స్థానం పదిలం • వైఎస్సార్‌సీపీ భీమిలి సమన్వయకర్త చిన్న శ్రీను • జయంతి వేళ మహానేతకు ఘన నివాళులు



వేములవలస కూడలిలో కేక్ కట్ చేస్తున్న మజ్జి శ్రీనివాసరావు



ఆనందపురంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ లక్ష్మి తదితరులు



పద్మనాభం జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ గిరిబాబు



ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు అందిస్తున్న మూడోవార్డు నాయకులు



ఆరోవార్డులో కేక్ కట్ చేస్తున్న నాయకులు, కార్యకర్తలు



సాగర్‌నగర్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి



మధురవాడలో నివాళులు అర్పిస్తున్న వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు తదితరులు



ఉప్పాడలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ దొలపల్లి కొండబాబు



వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న 5వ వార్డు అధ్యక్షుడు పోతిన హనుమంతురావు

తగరపువలస: రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు విద్య, వైద్యం, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర సంక్షేమ పథకాల ద్వారా చేరువ అయిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు ప్రపంచంలో తెలుగుజాతి ఉన్నంతవరకు చిరస్థాయిగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ భీమిలి సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం వైఎస్సార్ జయంతి సందర్భంగా ఆనందపురం మండలం వేములవలస కూడలిలో జరిగిన వేడుకలలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ తాను సీఎంగా పరిపాలన చేసింది అయిదేళ్లే అయినా దేశంలో మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వానికి ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాల ద్వారా మార్గదర్శకునిగా నిలిచాడన్నారు. ఆయన బాటలోనే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కూడా గత అయిదేళ్లు సంక్షేమ పాలన అందించారన్నారు. అలవిగాని హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయలేక ప్రజలపై విద్యుత్, నిత్యావసర సరకుల ధరల భారంతో నడ్డి విరగ్గొడుతోందన్నారు. మళ్లీ జగనన్న పాలన ద్వారా రాజన్న రాజ్యం తెచ్చుకుందామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షుడు బంక సత్యం, మజ్జి వెంకటరావు, బోని అప్పలనాయుడు, పాండ్రంగి అప్పారావు, బంక కృష్ణంనాయుడు, కోరాడ సూర్య, పాండ్రంగి శ్రీను, బొట్ట రామకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పిన్నింటి వెంకటరమణ, కోరాడ అప్పలస్వామినాయుడు, గుసిడి ముత్యాలు, షిణగం దామోదరరావు, కోరాడ సాధు రాంబాబు, షిణగం అప్పలరాజు, దొంతల కనకరాజు, మరుపిల్ల చిన్నయపాత్రుడు, చెన్నా సత్యం, కాళ్ల గౌరి, ఇల్లపు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

• ఆనందపురంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ చందక లక్ష్మి, సూరిబాబు, అప్పలనాయుడు, వైస్ సర్పంచ్ బంటుపల్లి రమణమ్మ, యడ్ల రామారావు, అప్పలనాయుడు, షిణగం రమణ వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించి, స్వీట్లు పంపిణీ చేశారు.

• నీళ్లకుండీల కూడలి వద్ద లెంక రాంబాబు, పల్ల రమణ, కోరాడ వెంకటరమణారావు, ముసలినాయుడు, రౌతు శ్రీను తదితరులు కేక్ కట్ చేసి, వైఎస్సార్‌కు నివాళులు అర్పించారు.

రోగులకు పండ్ల పంపిణీ

భీమునిపట్నం: వైఎస్సార్‌సీపీ మూడో వార్డు అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో ముందుగా పెద్ద బజారు, చిన్నబజారు, తోటవీధి ప్రాంతాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రి వద్ద రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మూడో వార్డు పార్టీ ఇన్‌చార్జి మైలిపల్లి షణ్ముఖరావు, నాయకులు వాసుపల్లి కొండబాబు, కదిరి ఎల్లాజీ, కోండ్రు రామసూరప్పడు, పిన్నింటి ఎర్రయ్యరెడ్డి, మైలిపల్లి లక్ష్మణరావు, గుండాసి మధునాయుడు, రాంభుక్త ప్రభాకర్‌నాయుడు, చెల్లూరి గౌరినాయుడు, బాకి రమణారెడ్డి, ముక్కి కృష్ణ పాల్గొన్నారు.

పద్మనాభంలో..

పద్మనాభం: పద్మనాభం, మద్ది, అనంతవరం జంక్షన్లలోని వైఎస్సార్ విగ్రహాలకు జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, ఎంపీపీ కంటుబోతు రాంబాబు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు సిరుగుడి ఆదినారాయణ, ఈర్ల ఈశ్వరరావు, బుగత సత్యనారాయణ, మరగడ అప్పారావు, మామిడి శివ రామకృష్ణ, తోనంగి అప్పలనాయుడు, మజ్జి శంకర్, బి.చైతన్య, చందక శ్రీను, బుగత శ్రీనివాసరావు, కోరాడ రామేశ్వరరావు, సీర సూరప్పడు, అప్పలరాజు పాల్గొన్నారు.

మధురవాడలో..

మధురవాడ: మధురవాడ పీహెచ్‌సీ వద్ద గల రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఏపీ నగరాలు కార్పొరేషన్ మాజీ చైర్మన్, 7వ వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు ఘన నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి, పేదలకు రొట్టెలు, పండ్లు పంచిపెట్టారు. వివిధ విభాగాల నాయకులు వంకాయల మారుతీప్రసాద్, పిళ్లా సూరిబాబు, పిళ్లా పాపారావు, బంగారు ప్రకాశ్, మగ్గూరి వెంకటరమణ, చేకూరి రజని, తమ్మినేని వరలక్ష్మి, రాజు, వెంకటేష్, ఎల్లాజీ, సూర్యనారాయణ, బెల్లాపు పాపారావు, గోపి, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

• చంద్రంపాలెం బాపూజీ కళామందిరం వద్ద గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆరో వార్డులో..

పీఎం పాలెం: పాత పీఎం పాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలోని వైఎస్సార్ విగ్రహానికి ఆరో వార్డు నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం 5 కిలోల కేక్ కట్ చేశారు. పేదలకు స్నాక్స్ పంచిపెట్టారు. పార్టీ మహిళా నాయకురాలు పిళ్లా సుజాత, 6వ వార్డు అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, పోతిన సూరిబాబు, రాజేశ్వరి, గుంటుబోయిన శ్రీను, పోతిన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

4వ వార్డులో..

కొమ్మాది: జీవీఎంసీ 4వ వార్డు చేపలుప్పాడలో వైఎస్సార్ చిత్ర పటానికి కార్పొరేటర్ దొలపల్లి కొండబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు బోర రామకృష్ణ, అచ్చారావు, నల్లబాబు తదితరులు పాల్గొన్నారు.

8వ వార్డులో.. : సాగర్‌నగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి వార్డు అధ్యక్షుడు గుడ్ల పోలిరెడ్డి నివాళులు అర్పించారు. పార్టీ సీనియర్ నాయకులు నొడగల రాంబాబు, చెన్నాదాసు, ఎరుపిల్లి అప్పలరాజు, మాదు చంటి, రమణమూర్తి, మాదు బుజ్జి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

5వ వార్డులో.. : బోరవానిపాలెంలో వార్డు అధ్యక్షుడు పోతిన హనుమంతు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కార్యక్రమంలో ప్రసాద్, బాబ్జీ, సుబ్రహ్మణ్యం, నాగోతు చిన్న తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ చేసిన మేలు మరువలేం

తగరపువలస: వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజలకు చేసిన మేలు ఎన్నటికీ మరువలేనిదని సీనియర్ నాయకుడు దాట్ల పెదబాబు అన్నారు. భీమిలి మండలం టి.నగరపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి మండల నాయకులు, ప్రజాప్రతినిధులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి వాసురాజు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు గాడు శ్రీను, సర్పంచ్‌లు ఎంపీటీసీలు పొట్నూరు చంద్రశేఖర్, శిరిగుడి ఈశ్వరరావు, చెల్లూరి నగేష్, కొయ్య రామకృష్ణారెడ్డి, మజ్జి సూరినాయుడు, సమ్మిడి శ్రీనివాసరావు, ఉండ బట్ల చిన్నారావు, పల్లా సన్యాసిరావు, దుంపల ప్రభాకర్, బోని సన్నిబాబు, అక్కరమాని అప్పలనాయుడు,రవ్వ ఈశ్వరారావు, ఎర్రయ్య పాల్గొన్నారు.

• జీవీఎంసీ భీమిలి జోన్ 1,2 వార్డుల నాయకులు బైపాస్ రోడ్డు వద్ద జరిగిన కార్యక్రమంలో కేక కట్ చేసి, 100 మంది పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 2వ వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, జిల్లా అధికార ప్రతినిధి బింగి హరికిరణ్‌రెడ్డి, రాష్ట్ర,జిల్లా నాయకులు అక్కరమాని మంగరాజు, జీరు వెంకటరెడ్డి, డబ్బీరు ప్రశాంతి, చిప్పాడ వెంకటేష్, మాజీ డైరెక్టర్ శీరపు అప్పలరెడ్డి, నీలాపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

• 2వ వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చిల్ల బాబయ్యరెడ్డి,చిల్ల గణేష్ రెడ్డి, చిల్ల సూర్యనారాయణరెడ్డి, జగన్నాథ ఎల్లాజీ, చేట్ల శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, వంశీరెడ్డి పాల్గొన్నారు.

• బంగ్లామెట్ట, అంబేడ్కర్ కూడలిలో జరిగిన కార్యక్రమంలో వెంపాడ వెంకట రమణ, తమ్మిన నరసింగరావు, సిమ్మల ప్రసన్న, తమ్మిన కూర్మారావు, చింతగుంట శివ తదితరులు పాల్గొన్నారు.

• చిల్లపేటలో జరిగిన కార్యక్రమంలో దల్లి అప్పలరెడ్డి, సరగడ శివాంజనేయరెడ్డి, తెడ్లాపు అప్పలరాజు, శీరపు శ్రీరాములు, చిల్ల సూరిబాబు, సరగడ శివారెడ్డి, డెక్కతి శ్రీనివాసరెడ్డి, కొత్తయ్యరెడ్డి పాల్గొన్నారు.

• ఆనందపురం మండలం గంభీరంలో పలువురు నాయకులు వైఎస్సార్‌కు నివాళులు అర్పించారు.

సింహాచలం: అడవివరంలోని ఓ కల్యాణమండపంలో 98వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్సార్ జయంతి నిర్వహించారు. పార్టీ వార్డు అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అడవివరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



టి.నగరపాలెంలో నివాళులు అర్పిస్తున్న భీమిలి మండల ప్రజాప్రతినిధులు



బైపాస్ రోడ్డులో కేక్ చేసి చీరలు పంపిణీ చేస్తున్న జీవీఎంసీ 1,2 వార్డుల నాయకులు



కేక్ కట్ చేస్తున్న రెండో వార్డు నాయకులు



చిల్లపేటలో కేక్ కట్ చేసి, వైఎస్సార్‌కు నివాళులు అర్పిస్తున్న నాయకులు, అభిమానులు

బట్టర్‌ఫ్లై పార్కు సందర్శించిన కమిషనర్

భూ బదలాయింపు అంశాల పరిశీలన

మధురవాడ: మధురవాడ ఎంఎస్ఆర్ లేఅవుట్‌లోని బట్టర్‌ఫ్లై పార్కుకు సంబంధించిన ప్రైవేటు యజమానుల స్థలాన్ని పార్కుకు - పార్కుకు సంబంధించిన కొంత స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు భూ బదలాయింపు చేయడంపై పూర్తి నివేదిక అందజేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ చీఫ్ సిటీ ప్లానర్ (సీసీపీ) ప్రభాకర్‌ను ఆదేశించారు. మంగళవారం ఆయన జోన్-2 జోనల్ కమిషనర్ కొట్యాడ కనక మహాలక్ష్మి, సీసీపీ ప్రభాకర్ తదితరులతో కలసి పార్కును సందర్శించారు. కొలతలు, పత్రాలు, సర్వే రికార్డులను పరిశీలించారు. స్థల యజమానులతో మాట్లాడి స్థల మార్పిడికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. పార్కు సమీపంలోని అపార్ట్‌మెంట్ వాసులతో మాట్లాడి భూ బదలాయింపుపై సూచనలు కోరగా..వారు బదలాయించడం వలన ఆకృతి బాగా వస్తుందన్నారు. న్యాయపరమైన చిక్కులు లేకుండా చూసి, పార్కు నిర్వహణను తమకు అప్పగించాలని కోరారు. కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, జీవీఎంసీ సిటీ ప్లానర్ ధనుంజయ, డీసీపీ హరిదాసు, ఏసీపీ తిరుపతి రావు, ఎస్టేట్ ఆఫీసర్ పీఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



భూ బదలాయింపునకు ప్రతిపాదించిన ప్రైవేటు స్థలాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ కేతన్ గార్గ్

భూలోకమ్మ, బబ్బేలమ్మకు సారె సమర్పణ



భూలోకమ్మ వారికి సమర్పించిన సారె

మధురవాడ: జీవీఎంసీ 6వ వార్డు రేవళ్లపాలెం గ్రామ దేవతలు, బంగారమ్మ భూలోకమాతలకు రేవళ్లపాలెం పరిసర గ్రామాల మహిళలు ఆషాఢమాస సారెను సమర్పించారు. కమ్యూనిటీ హాలు నుంచి మేళతాళాలు, భాజాబజంత్రీలు, బాణసంచాతో భారీ ఊరేగింపుగా అమ్మ వార్ల ఆలయాలకు చేరుకుని, సారె సమర్పించారు. అమ్మవార్లకు చీరలు, ఇతర వస్తువులతో మొక్కులు చెల్లించుకున్నారు.



బబ్బేలమ్మ వారికి సారె సమర్పించేందుకు ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

బబ్బేలమ్మకు..

పీఎం పాలెం: కారుషెడ్ కూడలి వద్ద బబ్బేలమ్మ వారికి పాత పీఎం పాలెం పిలకవానిపాలెం తదితర ప్రాంతాల మహిళలు మంగళవారం సాయంత్రం సారె సమర్పించారు. పిండివంటలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. స్థానిక నాయకులు పోతిన శ్రీనివాసరావు, పిళ్లా వెంకటరావు, పోతిన సూరిబాబు, బాలాజీ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు లక్ష్మీపురం విద్యార్థులు

తగరపువలస: భీమిలి మండలం లక్ష్మీపురం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 9, 10 తరగతులకు చెందిన ఐదుగురు విద్యార్థులు బమ్మిడి సురేంద్ర, మొకర వాసు, కుప్ప సురేష్, బమ్మిడి పవన్, బోని కిరణ్ రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారు. గత నెల 27, 28 తేదీలలో కర్నూల్‌లో ఈ ఎంపిక పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వీరికి ప్రధానోపాధ్యాయుడు డి.సత్యారావు, వ్యాయామ ఉపాధ్యాయుడు చిల్ల వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు సర్టిఫికెట్లు అందించి, అభినందించారు.



పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రైతులు వివరాలను సరి చూసుకోవాలి

పద్మనాభం: అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతులు తమ వివరాలను ఈ నెల 13వ తేదీలోగా గ్రామ వ్యవసాయ సహాయకుల వద్దకు వెళ్లి సరి చూసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎంవీఎస్ చలం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకానికి ఇంతవరకు 6,417 మంది రైతులను గుర్తించినట్టు పేర్కొన్నారు. ఈ రైతులు తమ వివరాలు సరిగా ఉన్నాయో లేదో గ్రామ వ్యవసాయ సహాయకుల వద్దకు వెళ్లి సరి చూసుకోవాలని కోరారు.

ఘనంగా జట్లమ్మ ఉత్సవం

పద్మనాభం: మండలంలోని రేవిడిలో మంగళవారం జట్లమ్మ ఉత్సవం ఘనంగా జరిగింది. జట్లమ్మ ఆటో యూనియన్ ఈ ఉత్సవాన్ని నిర్వహించింది. అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు.



రేవిడిలోని జట్లమ్మ విగ్రహం

ఆనందపురం తహసీల్దారుగా శ్రీనుబాబు



తగరపువలస: ఆనందపురం తహసీల్దారుగా సూరిశెట్టి శ్రీనుబాబు నియమితులయ్యారు. ఇటీవల ఇక్కడ తహసీల్దార్‌గా శ్రీవల్లిని నియమించిన సంగతి తెలిసిందే. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనకు తెలియకుండా ఈమెను నియమించారని అడ్డు తగలడంతో ఆమె స్థానంలో శ్రీనుబాబును నియమించారు.

శాకాంబరీ.. నమోస్తుతే





తగరపువలస: భీమిలి మండలం దివీస్ రోడ్డులోని మద్దిలపేట వద్ద ఆలయంలో తోగాలమ్మ, ముత్యాలమ్మ వార్లను మంగళవారం శాకాంబరిగా అలంకరించారు. ఆషాఢమాసం సందర్భంగా కూరగాయలు, ఆకుకూరలతో అమ్మవారిని అలంకరించినట్టు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

ప్రత్యేక అలంకరణలో బబ్బేలమ్మ

పీఎం పాలెం: కారుషెడ్ బబ్బేలమ్మ అమ్మవారిని మంగళవారం శాకాంబరిగా అలంకరించారు. భక్తులు కూరగాయలు, పండ్లతో ప్రత్యేకంగా అలంకరించారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన

తగరపువలస: మానసిక ఆరోగ్యం బాగా లేకపోతే మనిషి ఆరోగ్యంగా ఉన్నట్లు భావించలేమని వాసవ్య మహిళా మండలి సాంత్వన ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ వై.గోపీచంద్ అన్నారు. ఆనందపురం పీహెచ్‌సీలో మంగళవారం మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తమ సంస్థ తరపున ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలకు వస్తారని నిద్ర పట్టకపోవడం, ఎక్కువగా ఒత్తిడికి గురి కావడం, ఆకలి లేకపోవడం, అతిగా కోపం, ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన రావడం వంటి లక్షణాలు రెండు వారాల కంటే ఎక్కువగా ఉంటే దగ్గరలోని ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలన్నారు.ఈ మానసిక ఆరోగ్య కార్యక్రమాలు జిల్లాలోని ఆనందపురం, పెందుర్తి, సింహాచలం ప్రాంతాలలో ప్రారంభించినట్టు ఆయన తెలిపారు. పీహెచ్‌సీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, వాసవ్య మహిళా మండలి సిబ్బంది పాల్గొన్నారు.

'అది గత ప్రభుత్వంలో ప్రారంభించినదే..'

తగరపువలస: ఆనందపురం మండలం శొంఠ్యాం పంచాయతీలో మంగళవారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించిన రూ.57 లక్షల విలువైన జల్ జీవన్ మిషన్ కుళాయిలను గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించారని పంచాయతీ వాసులు తెలిపారు. కొత్తగా హామీ ఇచ్చిన అభివృద్ధి పనులు చేసి చూపించాలని కోరారు.